# ఆర్‌బిఎఫ్-మాగుంట వివాదం పుట్టలో విషనాగులెవరు?

రాయపేట బెనిఫిట్ ఫండ్ లిమిటెడ్ ఈ కథలో మాగుంట శ్రీనివాసులురెడ్డి లేదా బాలాజీ గ్రూప్ పాత్ర, ప్రమేయం ఏమిటి? ఎంత? దాదాపు రెండు లక్షల మంది జీవితాలతో ముడిపడిన ఈ సమస్యకు నిజమైన కారకులు ఎవరు? ఇప్పుడు వారందరికీ జరిగిన నష్టం ఎవరు పూడుస్తారు? ఎప్పటికైనా వీరి డబ్బు తిరిగి వస్తుందా? సిరి సంపదలకు, భోగభాగ్యాలకు ప్రతీకగా భావించిన మాగుంట కుటుంబం ఒక్కసారి ఇంతటి సంక్షోభంలో ఎందుకు కూరుక పోయింది? కోట్లకు కోట్ల ధనరాసులు వారి ఇంటి గదులలో పడి మూలుగుతుంటాయని కథలుగా చెప్పుకునే పరిస్థితి నుంచి ప్రజల సొమ్ము తినేశారన్న అప్రతిష్ఠ భరించవలసి రావడానికి కారణమేమిటి? జనం నోళ్లలో విస్తృతంగా నానుతున్న ప్రశ్నలివి! వీటికి సమాధానాలు వెతకడం చాలా కష్టం.

ఆర్‌బిఎఫ్ ఛైర్మన్ సుబ్రహ్మణ్యం దేశం వదలి పారిపోయాడు. సింగపూర్‌లోనో, మరో దేశంలోనో సుఖంగా బ్రతుకుతున్నాడు. అతడు విమానమెక్కకుండా నిల్వగల్గి వుంటే చాలా ప్రశ్నలకు సమాధానాలు లభించి వుండేవి. కాని అది జరగలేదు. అతణ్ని వెనక్కు రప్పించేందుకు మన చట్టాలకు శక్తి లేదు. అతడు సింగపూర్‌లో కూర్చొని మాగుంట శ్రీనివాసులురెడ్డి తనకు అన్యాయం చేశాడని; ఆయన తీసుకొన్న అప్పులు తిరిగి చెల్లిస్తే తాను ఇండియాకు తిరిగి వచ్చి, డిపాజిటర్లందరికీ ప్రతి రూపాయి వెనక్కు ఇచ్చేస్తానని ఎకనామిక్ టైమ్స్ పత్రికలో ప్రకటించాడు. అది చదివిన వారెవరికైనా అయ్యో పాపం అన్పిస్తుంది. కాని ఇప్పుడు శ్రీనివాసులురెడ్డి తమ గ్రూపు తరఫున వున్న 85 కోట్ల రూపాయలు తిరిగి కట్టేస్తానని కోర్టుకు హామీ ఇచ్చారు. కాని సుబ్రహ్మణ్యం మాత్రం సింగపూర్ నుంచి తిరిగి రాలేదు; వచ్చే అవకాశం కూడా లేదు. అందుకు కారణం ఆర్‌బిఎఫ్ ఎగేసిన డిపాజిట్ల మొత్తం 85కోట్లు కాదు - 800కోట్లు! ఇంకా పైనే వున్నా ఆశ్చర్యం లేదు. ఒక్క శ్రీనివాసులురెడ్డి బాకీ రాబట్టగానే సమస్య పరిష్కారమౌతుందని జరిపిన ప్రచారం - తమ తప్పుల నుంచి తాము తప్పించుకోవడానికి చేసిందే! ఆ ప్రచార యజ్ఞానికి బాలాజీగ్రూప్‌ను ఒక సమిధవలె వాడుకున్నారు.

తమ వైపు నుంచి తప్పు ఎక్కడ జరిగిందో, ఎవరు చేశారో శ్రీనివాసులురెడ్డి కాని, వారి గ్రూప్ ప్రతినిధులుకాని ఇప్పటి వరకు వివరించి చెప్పలేదు. అప్పటికీ మౌనమే వారి సమాధానంగా వుంది. సమాధానం చెప్పలేకనా లేక సమాధానం చెప్పడం ఇష్టం లేకనా అన్నది ఎవరికి వారు చర్చించి నిర్ణయించు కోవలసిందే! కడుపు చించుకొంటే కాళ్లమీద పడుతుందనే నెర్వేదంతో మౌనాన్ని శరణు జొచ్చారన్పిస్తున్నది. నిజమైన కారణం అదేనని మా నమ్మకం.

వారు వివరణ ఇచ్చినా ఇవ్వక పోయినా దేశ వ్యాప్తంగా మాగుంట కుటుంబ గురించి తెలిసిన ప్రతి ఇంట్లో దీనిపై చర్చ జరుగుతున్నదిప్పుడు. నెల్లూరులో అయితే ప్రతి ఒక్కరి 'లిప్ టాక్' అదే! ట్రంకురోడ్డు చెట్ల క్రింద, టీ బంకుల బెంచీల మీద అదే సంభాషణ. నెల్లూరు జనజీవితంలో వారి కుటుంబానికి ఏర్పడిన అనుబంధం ఫలితం అది. గత పదిహేనేళ్లుగా నెల్లూరు జిల్లాలో ఎవరే సంస్థ ప్రారంభించినా, సభ జరిపినా ప్రథమ విరాళం వారిదే. రాజకీయాలు, వ్యాపారాలు, ఉద్యోగాలు, మధ్యస్థాలు, మాటసాయాలు... ఇట్లా అన్ని అవసరాలలో వారి ప్రమేయం వుండేది. అంతటి ఆత్మీయత పెంచుకున్నారు కాబట్టే, అంతగా చర్చనీయాంశం అవుతున్నారిప్పుడు. వీటన్నిటి చివర వారికి మిగిలింది - అప్రతిష్ఠ ఆవేదన, మానసిక క్షోభ మాత్రమే.

ఆర్‌బిఎఫ్ దగా వ్యవహారంలో మాగుంట కుటుంబం చేసిన తప్పుల కంటే, ఎవరో చేసిన నేరం నెత్తికెక్కించుకున్నదే అధికమనడం వాస్తవం. నిజం చెప్పాలంటే ఆ అభిప్రాయమే సమంజసం. తమ దగ్గర పనిచేసే సిబ్బంది పేర్లతో వున్న 85కోట్ల అప్పులను తిరిగి కట్టడానికి శ్రీనివాసులురెడ్డి కోర్టులో ఒప్పుకున్నాడు. కోర్టు వరకు అవసరం లేకుండా, అంతకు క్రితమే ఆర్‌బిఎఫ్ స్పెషల్

తరువాయి 6వ పేజీలో

# పొదితనాడు - పూంగినాడు

**నెల్లూరు జిల్లా పుట్టుపూర్వోత్తరాలు - 6**

**డాక్టర్ సి.వి. రామచంద్రరావు**

గతవారం నెల్లూరు జిల్లా చరిత్రలో పాకనాడు అనే పాలనా విభాగం గురించి చర్చించాం. పాకనాడు సువిశాల భూభాగానికి విస్తరించడంతో కాలక్రమంలో అందులో ఉప విభాగాలు ఏర్పడినాయి. వాటిలో పొదితనాడు అనేది ముఖ్యమైనది. ఈ విభాగం కావలి తాలూకాకు పరిమితమని శాసనాలు తెల్పుతున్నాయి. క్రీ.శ. 1217 నాటి కడనూతల శాసనం, క్రీ.శ. 1263 నాటి ముంగమూరు శాసనాలలో పొదితనాడు ప్రస్తావన వుంది. 'పాకనాటిలోని పొదితనాడు' అని పేర్కొన్నాయి ఈ శాసనాలు.

నెల్లూరు జిల్లాలో మరొక పాలనా విభాగం పేరు - పూంగినాడు. ఇది పాకనాడులో - అంతర్భాగమని కొన్ని శాసనాలు పేర్కొంటున్నాయి. కొన్ని శాసనాలు పాకనాటికి పర్యాయపదంగా పూంగినాడు అనే పేరు వాడాయి. కొన్ని శాసనాలను బట్టి పాకనాడు, పూంగినాడు వేర్వేరు ప్రాంతాలు అనే అభిప్రాయం కలుగుతున్నది. కొండవీటి రాజుల శాసనాలను ప్రకటించిన రామయ్య పంతులు - పూంగినాడు అనేది శ్రీశైల పూర్వ పార్శ్వికటం నుండి పూర్వ సముద్రం (బంగాళాఖాతం) వరకు వ్యాపించి వుండిందని అభిప్రాయపడ్డారు. అయితే ఇదే శాసన సంపుటి సంపాదకుడు కృష్ణ శాస్త్రి దానితో ఏకీభవించలేదు. పాకనాటిలో పూంగినాడు అంతర్భాగమని ఆయన అభిప్రాయం. ఈ పూంగినాడులో నెల్లూరు జిల్లాకు చెందిన ఒంగోలు, దర్శి, కందుకూరు తాలూకా గ్రామాలు వుండినాయి.

అనవేమారెడ్డి శాసనం బట్టి దానిని బట్టి పూంగినాడుకు అద్దంకి రాజధానిగా వుండిందని తెలుస్తోంది. విజయనగర పాలకుడైన రెండవ దేవరాయలు గుండ్లకమ్మ వద్దున పూంగినాటి విభాగంలోని పోలవరం అనే గ్రామానికి దేవర్త అనే పేరు మార్చి బ్రాహ్మణులకు అగ్రహారంగా ఇచ్చినట్లు ఒక తామ్ర శాసనం పేర్కొంటున్నది. కర్నూలు జిల్లా త్రిపురాంతకంలోని ఒక శాసనంలోనూ పూంగినాడు ప్రస్తావన వుంది. పూంగినాడు - చోళుల పాలనా కాలంలో జయంగొండ చోళ మండలంలో వున్నట్లు తమిళ శాసనాలు పేర్కొంటున్నాయి.

## ఉదయగిరి రాజ్యం

నెల్లూరు జిల్లా పరిపాలనా విభాగాలలో ఉదయగిరి రాజ్యం ఎంతో కీలకమైనది. క్రీ.శ. 1342నాటికి నెల్లూరు జిల్లా - విజయనగర సామ్రాజ్యంలో కలిసిపోయింది. విజయనగరరాజులు - నెల్లూరు, కడప

తరువాయి 8వ పేజీలో




15.2.2000 నిలుపు - మంగళవారం

16.2.2000 పెద్దకర్మ - బుధవారం

**బుర్లా శ్రీనివాసులరెడ్డి అంత్యక్రియలు**

చిన్మయా మిషన్ మాజీ అధ్యక్షుడు, వేదజ్ఞాని, సలహాలకు సత్యానికి సంకేతుడు, ఆత్మవిశ్వాసుడు, అజాత శత్రుడు, సాధుగుణ స్వభావి, **శ్రీ బుర్లా శ్రీనివాసుల రెడ్డి** 5-2-00 తేదీన, మమ్ము దు:ఖసాగరంలో ముంచి స్వర్గస్తులైనారు.

వారి పవిత్రాత్మకు ప్రశాంతత కలగాలని ఆశిస్తూ ...

**బుర్లా సరోజనమ్మ... భార్య**

మరదళ్ళు
జెట్టి పుష్పావతమ్మ
పల్లికల మనోహరమ్మ

తోడల్లుళ్ళు
జెట్టి బలరామరెడ్డి
పల్లికల వెంకటరమణారెడ్డి, ప్లాంటు మేనేజర్, ఖాజాపల్లెం పార్క్

# కృష్ణపట్నం పనులకు గ్రీన్‌సిగ్నల్

## మంత్రి విజయరామారావు

కృష్ణపట్నం పోర్టు పనులు మొదలవుతాయని ఇందులో ఎటువంటి సందేహాలు అవసరం లేదని రోడ్లు భవనాల శాఖ మంత్రి కడికనేని విజయరామారావు గట్టిగా చెప్పారు. పోర్టును స్వయంగా సందర్శించి వచ్చిన మంత్రి కలెక్టరేట్‌లోని గోల్డన్ జూబ్లీ హాల్‌లో 10తేది విలేఖరులతో మాట్లాడారు. కృష్ణపట్నం పోర్టును చెన్నై పోర్టుకు ధీటుగా రూపొందించాలన్నది ప్రభుత్వ ఆశయం. ఈ విషయంపై ఈ పోర్టు నిర్మాణ వ్యవహారాలు చూస్తున్న బ్రిటిష్ కన్సార్టియం బృందం తనతో కలసి మాట్లాడిందన్నారు. మౌళిక సదుపాయాల కల్పనలో భాగంగా నెల్లూరు - వెంకటాచలం మధ్యగా రైల్వే మార్గం నిర్మించాలి ఈ సర్వే విషయమై రైల్వే మంత్రి మమతా బెనర్జీతో ముఖ్యమంత్రి స్వయంగా మాట్లాడగా ఆమె సూత్రప్రాయంగా అంగీకరించారు. దీనిలో భాగంగా వెంకటాచలం - సర్వేపల్లి రోడ్డును అభివృద్ధి చేసే ప్రతిపాదనలు ఆర్‌అండ్‌బి శాఖ వద్ద వున్నాయి. ముందుగా నెల్లూరు - ముత్తుకూరు మధ్య సాగే 25 కిలోమీటర్ల రోడ్డును ఇఆర్‌పి పథకం క్రింద 8.5 కోట్లు ఖర్చుపెట్టి వెడల్పు చేయనున్నట్లు చెప్పారు. పోర్టులో ఓడలు వచ్చేందుకు వీలుగా 12 మీటర్ల లోతు వరకు ఇసుక తీయాలి. బెర్త్‌ల నిర్మాణం త్వరగా మొదలవుతుంది. ఏప్రిల్, మే నెల నుంచి వివిధ దేశాల నౌకలతో ఎగుమతులు, దిగుమతులు ప్రారంభమవుతాయి. ఇక్కడ ఏర్పాటు చేయబోయే మూడు పవర్ ప్రాజెక్టులు బి.బి.ఐ, జి.వి.కె. గ్రూప్, ఎన్.టి.పి.సిలకు కొన్ని సమస్యలు చుట్టుముట్టాయి. అవి వీడిపోతున్నాయి. ప్రభుత్వం పోర్టును అభివృద్ధి చేస్తే కంపెనీకి గ్యారంటీ నివ్వకపోయినా మౌళిక సదుపాయాల కల్పనకు వీలైనంత కృషి చేస్తుందన్నారు. రాబోయే సంవత్సరకాలంలో కాబోయే మంచి పోర్టు కృష్ణపట్నమని మంత్రి వ్యాఖ్యానించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి శ్రీలక్ష్మి కూడా పాల్గొన్నారు.

## అధికార పార్టీ వారికే పక్కా గృహాలా?

అధికార పార్టీకి అనుకూలంగా ఓటు వేయలేదని పక్కా గృహాల కేటాయింపులో పక్కాగా అన్యాయం చేస్తున్నారు. సూళ్లూరుపేట మండలం మంగళంపాడు గ్రామానికి చెందిన 24 మంది హరిజనులు, 20 మంది వెనుకబడిన తరగతుల వారు, నలుగురు ఇతర వర్గాలకు చెందిన 48 మంది, పక్కా గృహాల కోసం 1996 సెప్టెంబరు నెలలో దరఖాస్తు చేసారు. ఒక్కొక్కరు పక్కా గృహాల కోసం ప్రాథమికంగా కట్టే 311 రూపాయల డిపాజిట్ మొత్తం 14,928 రూపాయలను డిడిగా తీసి హౌసింగ్ బోర్డుకు పంపారు.

కొరవ 8వ పేజీలో



పెళ్లకూరులో ప్రజాసమస్యలను తెలుసుకొంటున్న సమాచార శాఖా మంత్రి డాక్టర్ యన్. శివప్రసాద్, డిపిఆర్‌ఓ వెంకటరత్నం కూడా ప్రక్కన వున్నారు.

# రొయ్యదొరల కోసం రైతుల బలి!

## జిల్లావార్తలు

సర్వేపల్లి రిజర్వాయర్‌లో నీళ్లు నిల్వ ఉండి కూడా డబ్బున్నవారి రొయ్యల గుంటల కోసం ఆయకట్టులోని పంట పొలాలకు నీరు ఇవ్వకుండా ఎండబెడుతున్న వైనమిది. సర్వేపల్లి రిజర్వాయరు ఈదగాలి అల్లీపురం చెరువు ఏడవ నెంబరు తూము ద్వారా నీటిని సరఫరా చేయకపోవడంతో వేలాది ఎకరాల్లో పంట నిలువునా ఎండిపోతుంది. సర్వేపల్లి రిజర్వాయర్‌లో ప్రస్తుతం 7.8 అడుగుల నీళ్లు నిల్వవున్నాయి. ఈదగాలి కాల్వ క్రింద రిజిస్టర్ ఆయకట్టు 5వేల ఎకరాల వరకు వుంది. నీటిని నిల్వ చేసి భవిష్యత్తులో రొయ్యల గుంటలకు అందించాలన్న కొందరు నాయకుల ఆలోచన మేరకు, ఇరిగేషన్ అధికారులు నీటి సరఫరా నిలిపివేసినట్లు తెలిసింది. ఉన్న నీటిని సక్రమంగా వదలితే చివరి పొలాల వరకు అందుతాయి. కానీ రొయ్యల గుంటలకు వదలాలన్న దురుద్దేశంతో నిలిపివేశారు. చెరువులో నీటిని ఇంజన్‌లు పెట్టి తోడుకుందామన్నా ఇప్పటికే ఎకరా సేద్యం చేయను 5వేల రూపాయలకు పైబడి ఖర్చవుతున్నా రైతులకు, ఇంజన్లతో నీటిని లిఫ్ట్ చేయడం అదనపు భారమే. ఈ ప్రాంత భూములు ఎండిపోతున్న విషయాన్ని ముఖ్యమంత్రితోపాటు జిల్లా కలెక్టర్ దృష్టికి రైతులు తీసుకెళ్లారు. 'నేవది క్రాప్' అంటూ తెగ నినదిస్తున్న అధికారులు స్పందించడమే తరువాయి.



# శ్రద్ధాంజలి

విహాయ కామాన్ యస్సర్వాన్ పుమాంశ్చరతి నిస్పృహః
నిర్మమో నిరహంకారః సశాన్తి మధిగచ్ఛతి

... భగవద్గీత

ఎవడు సమస్తములైన కోరికలను శబ్దాది విషయములను త్యజించి, వానియందేమాత్రమూ ఆశలేక, అహంకార మమకార వర్జితుడై ప్రవర్తించునో, అట్టివాడే శాంతిని పొందుచున్నాడు.

మా తల్లి

## శ్రీమతి అల్లారెడ్డి రుక్మిణమ్మ గారు

11.1.2000 తేది పరమపదించారు.

ఆమె ఆత్మకు చిరశాంతిని కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

కుమారులు:
అల్లారెడ్డి వెంకటకృష్ణారెడ్డి
అల్లారెడ్డి శ్యామసుందర్ రెడ్డి
అల్లారెడ్డి చంద్రమోహన్ రెడ్డి
డా॥ అల్లారెడ్డి వసంతకుమార్ రెడ్డి, U.S.A.
అల్లారెడ్డి రాధాకృష్ణారెడ్డి

కుమార్తె:
శ్రీమతి దువ్వూరు లక్ష్మీనారాయణమ్మ

రెండు వినూత్న శక్తుల కలయిక - విద్యా రంగానికి కానుక

# రత్నం కోచింగ్ సెంటర్

RATNAM EDUCATIONAL COMPLEX

హరనాథపురం, నెల్లూరు, Ph: 0861-336767, 321818, 325473, 321347, 321356, 321349

- నేటి విద్యా సంవత్సరము నుండి KORA విద్యా సంస్థలను మాయందు విలీనం చేసికొని, అధ్యాపక వృత్తిలో నిష్ణాతులైన "శ్రీ KORA" గారి పూర్తిస్థాయి సేవలతో 2000 - EAMCET నుండే ఉత్తమ శిక్షణనివ్వడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేయుటకు హర్షిస్తున్నాము.
- విద్యార్థుల బుద్ధి వికాసానికి, లక్ష్యసిద్ధికి వీలుగా సరియైన ప్రణాళికను తయారుచేసి దానిని డైరెక్టర్ కె.వి. రత్నం గారి స్వీయ పర్యవేక్షణలో అమలుపరచి, ఆశించిన ఫలితాలను సాధించుచున్న సంస్థ 'రత్నం'
- EAMCET కు ఆయువుపట్టు అయిన "Physics" పరిజ్ఞానమును విద్యార్థులకు కరతలామలకముగా బోధించుటలో నిష్ణాతులైన Sri KORA గారు మా "Excellent Teaching Staff" తో కలసి సమష్టిగా కృషి చేయుదురని తెలియజేయుటకు సంతసించుచున్నాము.
- 2000 - EAMCET Short Term Coaching మెడికల్ / ఇంజనీరింగ్ - తెలుగు/ఇంగ్లీషు మీడియాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ముగిసిన వెంటనే ప్రారంభము.
- విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా హాస్టల్ వసతి కలదు.
- గమనిక : రూ.1000లు D.D. / M.O. పంపి సీటు రిజర్వు చేసికొనవలయును.
- హైస్కూలులో చేరదలచినవారు వెంటనే సంప్రదించవలెను.
- ఈ విద్యా సంవత్సరము జూనియర్ ఇంటరు నుండి గణితశాస్త్ర నిష్ణాతులు, సుప్రసిద్ధ ప్రొఫెసర్ శ్రీ ఎ.వి. ధర్మపాదం గారి పర్యవేక్షణలో ఐ.ఐ.టి. శిక్షణ ప్రారంభించినామని తెలియజేయుటకు హర్షిస్తున్నాము.

## EAMCET - 2001 SPECIAL INTENSIVE COACHING 2000సం. JUNE నెలలో ప్రారంభమగును.

**RATNAM COACHING CENTRE**
Haranathapuram, Ph: 336767, 325473
**RATNAM JUNIOR COLLEGE** (Day Scholars)
Haranathapuram, Ph: 321323
**RATNAM RESIDENTIAL HIGH SCHOOL**
**RATNAM RESIDENTIAL COLLEGE FOR BOYS**
**RATNAM RESIDENTIAL MAHILA KALASALA**
Pidathapoluru, Ph: 37553, 37563, 37576

మా విద్యా సంస్థలు

**KORA COACHING CENTRE**
Saraswathi Nagar, Nellore, Ph: 321347
**KORA RESIDENTIAL COLLEGE**
Chemudugunta, Ph: 321349, 321350
**KORA RESIDENTIAL MAHILA KALASALA**
R.I. Reddy Nagar, Ph: 321358
**KORA JUNIOR COLLEGE** (Day Scholars)
Saraswathi Nagar, Ph: 321347

"విద్యార్థుల బంగారు భవిష్యత్తు" - "రత్నం విద్యాసంస్థల ఏకైక లక్ష్యం"

**K.V. Ratnam - Director**


Edited, Printed and Published by N. Dolendra Prasad at Zamin Ryot Press, Ph: 091-861-327354. Offset Printing at Zamin Ryot Press, Nellore